## కథ

# ప్రపోజల్


ఎం.వి.జె. భువనేశ్వరరావు

"ప్రణీత నుంచి ఆ రోజు వచ్చిన అరవయ్యో కాల్" అది. స్వాప్నిక్‌లో అసహనం లక్ష రెట్లు పెరిగింది. సెల్‌ఫోన్‌లో కాల్ ట్యూన్ ఆగకుండా మోగుతూనే ఉంది.

ప్రణీత నుంచొస్తున్న ఈ ఫోన్ డిస్ట్రబెన్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టడమెలా?.... ఒక్క క్షణం కళ్లు మూసుకొని ఆలోచించాడు.

స్వాప్నిక్ ఓ ప్రముఖ రచయిత.

ప్రణీత 'సాహితీ సురభి' సమావేశాల్లో హాజరయ్యే ఓ సాహిత్యాభిమాని. నెలకొకసారి జరిగే సమావేశాల్లో స్వాప్నిక్‌ని ఆమె చూడడం, ఆమెని స్వాప్నిక్ చూడడం తప్పితే అంతకు మించిన పరిచయం వాళ్లిద్దరి మధ్యన లేనే లేదు. కనీసం ఎదురెదురుగా నించొని ఒక నిమిషం పాటు మాట్లాడుకొన్న సందర్భాలు కూడా లేవు.



ఏ పరిచయమూ లేకుండానే....ఏ అవసరమూ రాకుండానే ఆమెనుంచి ఫోన్ కాల్స్ వెల్లువెత్తడం, అదీ రోజుకు దాదాపుగా వందసార్లు, అలా ప్రతీ రోజూ! దాంతో స్వాప్నిక్ కూడా ఇబ్బందవుతోంది. ఆఫీసులో ఉన్నా, ఇంట్లో ఉన్నా, ఫ్రెండ్స్‌తో పిల్లలతో ఉన్నా....భార్యతో ఉన్నా...మరే పనిలో ఉన్నా... ఈ ఫోన్‌కాల్స్ దాడి ఆగడం లేదు.

స్వాప్నిక్ మస్తిష్కంలో తళుక్కున ఓ ఆలోచన మెరిసింది. ఇక ఆలస్యం చేయకుండా ఎల్ బటన్ ప్రెస్ చేసి, ''హలో....'' అన్నాడు.

''అబ్బా..ఎంత సేపండి బాబూ, ఫోన్ ఎత్తడాన్కి.....'' ప్రణీత మాట్లాడు తోంది.

ఆ గొంతు వినగానే స్వాప్నిక్ కి చిరాకు మరింత పెరిగింది. అయినా తమా యించుకొని, ''ఇప్పుడే కదా! ప్రణీత మాట్లాడావు. మాట్లాడి పది నిమిషాలు కూఆ గడవనే లేదు. ఇక మేం పనులు చేసుకోవడం పూర్తిగా మానేయాలా? మీ ఫోన్‌లు రిసీవ్ చేసుకోవడం మాత్రమే మా డ్యూటీ అంటారా?'' కొంచెం ధైర్యం చేసుకొనే అడిగాడు.

''గొప్ప రైటర్ అని గర్వపడిపోతున్నారా? కొంచెం సేపు మాట్లాడడానికే అంత ఫోజా?''

స్వాప్నిక్‌లో అసహనం పెల్లుబికింది. అయినా బలవంతంగా అణచేసు కొని, ''అదేం కాదు. నిన్నొక విషయం డైరెక్ట్‌గా అడగొచ్చా...'' నెమ్మదిగా అడి గాడు.

''ఎందుకా డౌటు? నిక్షేపంగా అడగొచ్చు...''

''నేను మాటల మనిషిని కాదు. చేతల మనిషిని....''

''అయితే..''

''నేనడిగిన దానికేం ఫీలవ్వవు కదా?''

''నువ్వడిగితే కానే కాను...''

''నీతో ఒక రాత్రి గడపాలనుంది....''

''క్లియర్‌గా చెప్పు....''

స్వాప్నిక్‌కి భయమేసింది. అయినా ధైర్యం తెచ్చుకొని ''నువ్వు నాతో ఎంజాయ్ చెయ్యాలి....'' చెప్పేశాడు.

''నువ్వేనా మాట్లాడుతున్నది స్వాప్నిక్?''

''..................''

ఫోన్ కట్ అయింది....

''ఈ దెబ్బతో ఇంకెప్పుడూ ఫోన్ చెయ్యదు. పీడ విరగడయ్యింది.'' మన సులో సంతోషించాడు స్వాప్నిక్.

***

పగలు పన్నెండు గంటల్లో సగభాగం ఫోన్లు అటెండవ్వడానికే సరిపో తుంది. ఆ ఆరుగంటల్లో ఐదు గంటలు ప్రణీత ఫోన్లతోనే గడిచిపోతుంది. ఈ పని చేసినందుకే కంపెనీ తనకి వేలాది రూపాయల జీతమిస్తోందా?

స్వాప్నిక్ అంతరంగంలో మెదిలిన సందేహం!

నిజాయితీగా పన్జేసే తనకిలాంటి సమస్య రానే రాకూడదు. పెర్‌ఫెక్ట్‌గా ప్లాన్ చేస్కోని వస్తే..ప్లాన్ చేసిన పనులన్నీ పోస్ట్‌పోన్ అయిపోవడం, ఇన్ కంప్లీ ట్‌గా మిగిలిపోవడం స్వాప్నిక్ సర్వీస్‌లో ఈ మధ్య రిపీట్‌గా జరుగుతోంది. 'బాస్' ఉద్దేశం ఎలా ఉన్నా...స్వాప్నిక్‌కి మాత్రం సంతృప్తిగా లేనే లేదు. ఉద్యో గంలోనే కాదు, సద్యోగమైనా రచనా ప్రక్రియలోనూ ఇది రెగ్యులర్ ప్రాక్టీస్ అయ్యింది. ప్రణీతను ఒక్కరాత్రి డేటింగ్‌కి డేరింగ్‌గా ప్రపోజ్ చేసేసినా..స్వాప్ని క్‌లో ఏమూలో కొంచెం భయం మాత్రం లేకపోలేదు. తొంగి చూస్తూనే ఉంది...

ఆమెకది ఇష్టం కాకపోతే......తప్పనిసరిగా అసహ్యించుకుంటుంది. అస హ్యించుకొంటే మాట్లాడటాన్కి తప్పనిసరిగా వెనకడుగు వేస్తుంది. తనకి కావా ల్సింది కూడా అదే!

అలా కాకుండా ఆమె అందుకు సిద్ధమైపోతే....?? స్వాప్నిక్ కాళ్లు సన్నగా వణికాయ్. వెన్నులో చలి పుట్టుకొచ్చింది.

అనవసరంగా ఆ సెల్‌ఫోన్ కొనడమేలా?ఆ సాహితీ సురభి సమావేశాలకు వెళ్లడమేలా? ఆమె ఫోన్ కాల్స్‌ను రిసీవ్ చేస్కోవడమేల? ఆమె కాల్స్ నుంచి తప్పించుకోడాన్కి తనకిష్టం కాని....తన నేచరే కాని ప్రపోజల్స్‌తో ముందుకురి



కేసి....భయమూ టెన్షన్స్‌తో బాధపడడమేల? స్వాప్నిక్ గుండెలో గందరగోళం చెలరేగింది. ఆఫీస్ నుంచి ఇంటికొచ్చిన దగ్గర్నుండీ...అదే వేదన! ఆమెతో మాట్లాడటాన్కి సిద్ధపడితే..రోజుకు కనీసం వంద కాల్స్ రిసీవ్ చేసుకోవడానికి ప్రిపేరవ్వాలి. అంటే ముందు చూస్తే నుయ్యి!

ఆమెనుంచి తప్పించుకోవడానికి ఇష్టం లేకపోయినా డేటింగ్‌కి ప్రపోజ్ చేసి......పర్యవసానానికై ఎదురు చూస్తూ భయపడాలి... అంటే వెనక గొయ్యి! ఆ ఆలోచనల్లోనే అలసిపోయి....అర్ధరాత్రయ్యేక నిద్రాదేవత ఒడిలోకి నిదా నంగా జారిపోయాడు.

***

వారం రోజులు గడిచినా, ప్రణీత నుంచి ఫోన్ రాకపోయేసరికి స్వాప్నిక్ మనసులో అలజడి బదులు ఆనందం నెలకొంది. దిన దినగండం స్థానంలో క్షణం క్షణం సంతోషం చొచ్చుకు వచ్చి...స్వాప్నిక్ జీవితాన్ని ముఫ్పై ఫ్లవర్స్లూ, మూడొందలు ఫ్రూట్స్‌గా మార్చేసింది. జోరుగా బైక్ డ్రైవ్ చేసుకుంటూ హుషా రుగా విజిల్ వేసుకుంటూ వెళుతున్నాడు.సెల్‌ఫోన్ 'ట్రింగ్'మంది.

ధైర్యంగా పాకెట్‌లో ఉన్న సెల్‌ఫోన్‌ను ఆన్ చేసి ఇయర్స్‌కి ఇయర్ ఫోన్ తగిలించుకున్నాడు. వయ్యారంగా 'హలో' అన్నాడు.

''ఈ రోజు మా ఇంటికి వస్తావా?'' అవతలి నుంచి ఆడగొంతు మాట్లాడు తోంది. స్వాప్నిక్ ఒక్కసారిగా బిత్తరపోయాడు.

''నువ్వే....మా ఇంటికి రా...''

స్వాప్నిక్‌లో కంగారు మొదలైంది.

''ఎవరు మీరు?'' ఆతృతగా అడిగాడు.

''వేషాలాపి, సాయంత్రం ఇంటికి రా...లేకపోతే గొడవవుతుంది....'' ఆదేశిం చిందా గొంతు.

''ఎవరండీ మీరు? రాంగ్ నెంబర్!'' గట్టిగా అరిచాడు. అవతలి నుంచి మాట్లాడుతున్నదెవరో అర్థం కాక.

బైక్‌నిరోడ్డు పక్కగా ఆపి, ''ఎవరండి మీరు?'' మరోసారి అడిగాడు.

''చెముడొచ్చిందా? నేను ప్రణీతను మాట్లాడుతున్నాను. సాయంత్రం ఇంటికి రా. వస్తున్నావు కదా!'' ప్రణీత మాటలు, బాకుల్లా స్వాప్నిక్ చెవుల్లో గుచ్చుకున్నాయ్.

అయిష్టంగానే...రానంటే... ఏమంటుందోననే భయంతోనే ''సరే..వ.. స్తా....ను..'' అన్నాడు.

అవతలి నుంచి ఫోన్ కట్ అయింది.

రెండు కళ్లనీ, రెండు వేళ్లతో గట్టిగా నొక్కి....రెండు నిమిషాలు 'మౌన వేదన' అనుభవించి ఆఫీసుకు లేటవుతుందని హడావుడిగా బైక్ స్టార్ట్ చేసి ముందుకి కదిలాడు.

***

స్వాప్నిక్‌కంతా భయం భయంగా ఉంది. ప్రణీత అనూహ్యంగా ప్రవర్తిస్తే అతడిక 'హెల్ప్‌లెస్'గా ఆమెను కాదంటే, హిస్టీరిక్‌గా బిహేవ్ చేస్తుంది. అందుకే రాక తప్పలేదు. తడబడుతూనే వెళ్లి, వాళ్లింటి కాలింగ్ బెల్ నొక్కాడు.

నాగస్వరం విన్న నాగుపాములా...వెను వెంటనే తలుపులు తెరుచుకోవడం లిప్తకాలంలో జరిగిపోయాయి.

ఎదురుగా ప్రణీత!

సిగ్గుమొగ్గయి ముడుచుకుపోతూ...పెదాల కదలికలతోనే....సాదరంగా లోనికి ఆహ్వానించింది.

స్వాప్నిక్‌కి భయం ఏమాత్రం తగ్గలేదు. సంకోచిస్తూనే లోనికి అడుగుపెట్టాడు.

అతని చెయ్యి పట్టుకొని మరీ లోనికి లాక్కెళ్లింది. స్వాప్నిక్‌కి అంతా అయోమయంగా ఉంది. కూర్చోమని సోఫా చూపించింది. అతడు సోఫాలో కుదురుగా కూర్చోగానే.....అతనికి అభిముఖంగా ఆమె కూడా కూర్చొంది. ట్రాన్స్‌పరెంట్ వైట్ నైటీలో నుంచి రోజ్‌కలర్ బ్రాసరీ, ఎల్లోకలర్ పెట్టికోట్ స్పష్టంగా కనిపిస్తున్నాయ్. ఆమె తన కళ్లను కలువల్లా వికసింపచేసి....తదేకంగా అతని వైపే చూస్తోంది. స్వాప్నిక్ మనసు వశం తప్పసాగింది. తను ఎందుకు వచ్చాడో కూడా మరిచిపోయాడు. పెదాలకు మునిపంట స్పర్శతో ఘర్షణ రగిలిస్తూ కవ్వింపుగా చూస్తోందామె!

స్వాప్నిక్‌కి ఒక్కసారిగా గతం గుర్తుకొచ్చి....తేరుకున్నాడు. ''ప్రణీతా....నువ్వెందుకు రమ్మన్నావో చెప్పు..'' సూటిగా అడిగేశాడు.

కుంభకటకం లాంటి వాడైన ఆమె చూపులు మరో పక్క అతనిలో అలజడి రేపుతున్నాయ్. ఆమె నుంచి ఏ జవాబూ రాలేదు.

''ప్రణీత గారూ...నేను వెళతాను. ఎందుకు రమ్మన్నారో చెప్పండి..'' బిగ్గరగా అడిగాడు.

కిసుక్కున నవ్విందామె.

గబగబా లేచి...ఇంటి తలుపుని లోపల్నుంచే గడియ వేసి లాక్ చేసి సరాసరి స్వాప్నిక్ దగ్గరకొచ్చింది.

వెండి పళ్లెంలో సిద్ధం చేసిన బర్త్‌డే కేక్, ప్యూర్ ఘీ స్వీట్స్, ఫ్రై చేసిన బాదమ్, హాట్ కాజూ, బ్లాక్ గ్రేప్ జ్యూస్ తీసుకొచ్చి పెట్టింది.

''ఈ రోజు నా బర్త్‌డే. నీ స్వీట్ కిస్సులను నాకు హాట్ హాట్‌గా ఇచ్చేస్తే ఓ గ్రేట్ గిఫ్ట్ అయిపోతుంది.....'' హస్కీగా చెప్పింది.

## సంగీత దర్శకురాలు కానున్న శృతిహాసన్



తండ్రి నటనా వారసత్వాన్ని అందిపుచ్చుకోకుండా సినీరంగంలోనే ఇతర విభాగాలలో రాణించాలనుకుంది కమల్ హాసన్ కుమార్తె శృతి హాసన్. తండ్రి కమల్‌హాసన్ నటిస్తున్న ఓ తమిళ చిత్రానికి శృతి సంగీతాన్ని అందిస్తోంది. కాకపోతే ఈ సినిమాలో పాటలు లేవంతే! కేవలం బ్యాక్‌గ్రౌండ్ సంగీతాన్ని మాత్రమే శృతి అందిస్తోంది. ఈ సినిమా షూటింగ్ అతి త్వరలో ప్రారంభం కానుంది.

స్వాప్నిక్ కిదంతా ఓ స్వప్నంలా ఉంది..

తనకి తెలియకుండానే.. ఆమె ఒడిలో నున్న వెండి పళ్లెంలో నుండి కేక్, స్వీట్స్, నట్స్ ని తినేస్తూ.. గ్రేప్ జ్యూస్‌ని సిప్ చేయసాగాడు. ఆమె అతనికి మరింత దగ్గరగా జరిగింది... స్వాప్నిక్ ఒక్కసారి గదంతా.. చుట్టూ తలను త్రిప్పి పరికించాడు.. ఎవ్వరూ లేరు.. అతని భయం అర్థమైనట్లుగా ''స్వాప్నిక్.. ఇంట్లో ఎవ్వరూ లేరు.. రేపు రాత్రి వరకూ మరెవ్వరూ రారు.. డోంట్ వర్రీ..'' నెమ్మదిగా చెప్పింది ప్రణీత.

స్వాప్నిక్ కొంచెం స్థిమిత పడ్డాడు. వెండి.. పళ్లెంలోని పదార్థాలను ఒక్కొక్కటిగా నోట్లో వేస్కొని.. వాష్ బేసిన్ ఎక్కడ? అన్చెప్పి.. పైకి లేచాడు.. అతనికి కళ్లతోనే వాష్‌బేసిన్ ఎక్కడుందో చూపించింది ప్రణీత. వాష్ చేస్కొని హాలులోకి అతన్నలాగే ముందుకు త్రోసుకు వెళ్లి, బెడ్‌రూంలోని బెడ్‌పై పడేసింది...

అతని కేమీ అర్థం కాలేదు.. షాకయిన స్వాప్నిక్ క్షణాల్లో తేరుకొని.. వెనక్కి లేచి చూశాడు..

తన ఒంటిపై నున్న నైటీని గబగబా పైకెత్తి తీసేయసాగింది ప్రణీత.

''ప్రణీతా.. నువ్వేం చేస్తున్నావ్..'' గట్టిగానే అరిచాడు..

''నువ్వు నన్ను ఫోన్‌లో ఏం అడిగావ్?'' ధీటుగానే ప్రశ్నించిందామె..

''సారీ.. ప్రణీత.. ఒక్క క్షణం ఆగు. దయచేసి ఆ నైటీని విప్పేయకు..'' అంటూ కళ్లు మూసుకొన్నాడు.

''ఈ రోజు నా బర్త్‌డే.. అందుకనే నువ్వు కోరుకొన్నది నీ కివ్వాలనే.. నిన్ను ఈ రోజు ఇన్వైట్ చేశా..'' బదులిచ్చిందామె.

''సారీ ప్రణీతా.. నా ఉద్దేశ్యం వేరు..''

ఆమె ఊరుకోలేదు.. అతనిపైకి ఒక్కసారిగా ఉరికి.. అతని గుండెలపై వాలి.. గాఢంగా ఆలింగనం చేసుకొంది.. ముద్దులతో అతనికి ఊపిరాడనీకుండా గట్టిగా హత్తుకొంది..

''నీ ఉద్దేశ్యం వేరు.. నా ఉద్దేశ్యం వేరు.. అవన్నీ వారం రోజుల క్రితం వరకూ..! ఇప్పుడదేం లేదు.. ఇద్దరం ఒక్కటవుదాం.. నువ్వంటే నాకు పిచ్చి ప్రేమ.. నీతో మాట్లాడ కుండా నేనుండ లేను..'' అతని ముఖంపై ముఖం పెట్టి చెప్పింది.

''... కాని.. నువ్వంటే నా కలాంటి ఇష్టం లేదు.. ప్రణీతా..'' దిక్కులు పిక్కటిల్లేలా అరిచాడు స్వాప్నిక్.

''ఏం ఎందుకని?'' అతన్నుండి విడిపడుతూ.. మరోప్రక్క ఏడుస్తూ అడిగింది ప్రణీత.

''అభిమానం వేరు.. ప్రేమ వేరు.. జీవితం వేరు.. నన్ను నువ్వు అభిమానించటంలో తప్పు లేదు.. ప్రేమించటం కూడా తప్పుకాదు. నేను రచయితననో, అందగాడిననో నువ్వు నన్ను ఇష్టపడొచ్చు... వ్యామోహం పెంచుకొని ఉండవచ్చు. అంత మాత్రాన నిన్ను నా స్వార్థం కోసం ఉపయోగించుకోవటం బాధ్యతా రాహిత్యమే అవుతుంది. ఇందులో నా తప్పు ఉంది... నేనూ అలా ప్రపోజ్ చేసి ఉండాల్సింది కాదు.. కేవలం వెల్లువెత్తుతున్న నీ ఫోన్‌కాల్స్ బారి నుండి తప్పించు కోవటానికే నేనలా ప్రపోజ్ చేశాను. తప్పితే.. నిన్ను అనుభవిద్దామని మాత్రం కాదు.. దయచేసి నన్ను అర్థం చేసుకో... నాతో తప్పు చేయించి ... నువ్వు నేనూ జీవితాంతం పాపభీతితో.. నిత్యం కుమిలిపోతూ సాగించే అశాంతి జీవితాన్ని ఆహ్వానం పలకొద్దు ప్లీజ్..''

ఆమె రెండు చేతులూ పట్టుకొని బ్రతిమిలాడాడు స్వాప్నిక్.

అతన్నుండి విడిపించుకొని.. దూరంగా జరిగి ... ఇంటి తలుపు తెరచి.. అతన్ని బయటకు నడవమని సైగ చేస్తూ... కోపాగ్ని నేత్రాలతోనే దారి చూపింది ప్రణీత.

*

చిరునామా :
ఎం.వి.జె. భువనేశ్వర రావు
డోర్ నెం. 15-21-12/3,
ఉమెన్స్ కాలేజీ దగ్గర,
అనకాపల్లి - 531 002. ఫోన్: 08924-225151